నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

## కరీంనగర్ గడ్డకు
# నేడు గులాబీబాస్





కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో సిద్ధమైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సిద్ధమైన సభా వేదికలు
- ఆయాచోట్ల పూర్తయిన ఏర్పాట్లు
- సమరోత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

2లో..

### నేటి ప్రజా ఆశీర్వాద సభలు

**నియోజకవర్గం :** కరీంనగర్
వేదిక : ఎస్సారార్ కళాశాల మైదానం

**నియోజకవర్గం :** చొప్పదండి
వేదిక : గంగాధర మండలం మధురానగర్ శివారులోని పత్తికుంటపల్లి

**నియోజకవర్గం :** హుజూరాబాద్
వేదిక : జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం

బీఆర్ఎస్ అధినేత, ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కరీంనగర్ గడ్డకు రాబోతున్నారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై, దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ఎన్నికలపై ప్రజలను చైతన్యం చేయనున్నారు. గత పాలనలో పడ్డ బాధలు, స్వరాష్ట్రంలో సాధించిన విజయాలను కండ్లముందుంచనున్నారు. అలాగే ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. అక్కరకురాని పార్టీలకు ఓటు వేసినా జరిగే నష్టాన్ని వివరించనున్నారు. నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సభా వేదికలు సిద్ధం కాగా, ఆయాచోట్ల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు సభలను విజయవంతం చేసే పనిలో తలమునకలయ్యారు.

- కరీంనగర్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

## జన జాతర
కోరుట్ల గులాబీమయం

- ఎమ్మెల్సీ కవిత రోడ్‌షోలకు నీరాజనం
- కదిలివచ్చిన మహిళాలోకం
- అడుగడుగునా అపూర్వ స్వాగతం
- మేడిపల్లి ఎక్స్ రోడ్డు నుంచి ఇబ్రహీంపట్నం, ముత్యంపేట నుంచి మల్లాపూర్ దాకా భారీ బైక్ ర్యాలీ
- దారి వెంట జేజేలు పలికిన ప్రజానీకం
- ప్రజలను కట్టిపడేసిన కవిత ప్రసంగం
- అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లను దీవించాలని విజ్ఞప్తి

..3లో



మెట్‌పల్లి రూరల్ మండలం వెల్లుల్లలో ఎమ్మెల్సీకి స్వాగతం పలుకుతున్న ప్రజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

# తెలంగాణను తెర్లు చేసుకోవద్దు

- బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలు గెలుస్తరు.. బతుకులు బాగుంటయి
- పదేళ్లలోనే రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో టాప్‌లో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌ది
- ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సీఎంగా ఆయన రికార్డ్ సృష్టిస్తరు
- సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- కోరుట్ల నియోజకవర్గంలో రోడ్‌షోలు

### దొంగల చేతుల్లోకి పోనివ్వద్దు

5లో..

'బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలు గెలుస్తరు. బతుకులు బాగుంటయి. బీజేపీ, కాంగ్రెస్ గెలిస్తే కేవలం ఆ పార్టీలు మాత్రమే గెలుస్తయి. జీవితాలు ఆగమైతయి. రాష్ట్రం ఏర్పడితే చీకట్లు అలుముకుంటాయని, నీళ్లు రావని, కరువు ఉంటుందని ఆనాడు ఆంధ్రా ప్రాంతం వాళ్లు విమర్శలు చేసిన్రు. కానీ, ఈ రోజు ఏమైంది? సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచింది. నేనొక్కటే చెబుతున్నా..? కొట్లాడి తెచ్చుకొని, అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలుపుకున్న తెలంగాణను తెర్లు చేసుకోవద్దు. దొంగల చేతుల్లోకి పోనివ్వవద్దు' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా బండలింగాపూర్, వెల్లుల్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, అయిలాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుతో కలిసి రోడ్డుషోలు నిర్వహించారు. ఆయాచోట్ల ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కర్ణాటకలో కాంగ్రెస్ వంద మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, కానీ, ఒక్కటి కూడా నెరవేర్చలేదని, వాళ్లు మాటమీద నిలబడేవాళ్లు కాదని విమర్శించారు. సంజయ్ కల్వకుంట్ల ఈ ప్రాంత బిడ్డ అని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- జగిత్యాల, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

## గులాంగిరీ చేసేవాళ్లా..
# ప్రగతివైపు నిలిచేవాళ్లా..

.. 12లో

- ఎవరు కావాలో మీరే ఆలోచించండి
- కాంగ్రెస్ వస్తే కటిక చీకట్లే
- వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టంగట్టాలి
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మపురి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర



పెద్దనక్కలపేటలో మాట్లాడుతున్న ఈశ్వర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే

### బతుకులు ఆగమైతయి.. భూములు ఎడారులైతయి



బీర్‌పూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న సంజయ్ కుమార్

- పథకాలు బందైతయి.. రాష్ట్రం పదేండ్లు వెనక్కిపోతది
- గోస పెట్టే పార్టీ కావాలా..? అండగా నిలిచే బీఆర్ఎస్ కావాలా..?
- ప్రజలే నిర్ణయం తీసుకోవాలి
- మరోసారి ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్
- సారంగాపూర్ మండలంలో ప్రచారం

..12లో